ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం 18 ఆగస్టు 2026

## దంచికొట్టిన వాన..ఆఫీస్ నుండి పోయేటోళ్లకు మస్తు తిప్పలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**

ఆకాశం బరాబర్ నల్లగా మారిపోయి, హైదరాబాద్ నగరంలో ఒకేసారి మస్తు వర్షం పడ్డది. అంబర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, బోరబండ, ఎర్రగడ్డ, అమీర్‌పేట్, ఎస్.ఆర్.నగర్, సనత్ నగర్, యూసఫ్‌గూడ, కృష్ణానగర్, మధురానగర్ దాకా అంతటా వాన దంచికొట్టింది. సాయంత్రం వేళ ఆఫీసుల నుండి ఇండ్లకు పోయేటోళ్లకు జర గట్టిగానే తిప్పలయ్యాయి, బండ్లు కూడా మెల్లగా కదిలినయి. ఇకపోతే ఇయ్యాల, రేపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వాన పడుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సాబ్‌లు చెప్పిన్రు!






మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి

**ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత**




**పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు.. రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!**




**స్పైడర్‌మ్యాన్‌కు కుక్కల టెన్షన్.. సూపర్ పవర్స్ గాయబ్.. ఉరుకుడే ..ఉరుకుడు !**

# నైజాం నాలా పైనే సీదా దౌడ్.. అఫీసర్లు 'ఖామోష్' డ్రామా






లంక బస్తీలో నాలా పై వెలిసిన అక్రమ నిర్మాణాలు




దర్జాగా షెడ్డు గేటుపై వెలిసిన ఇంటి నంబరు

- ➤వార్తలొచ్చినా, మేటర్ పైదాకా పోయినా డోంట్ కేర్
- ➤గోల్నాకలో 'అప్పనంగా' సర్కారు జాగ
- ➤నాలా పైన రేకుల షెడ్లు..ఇంటి నంబర్ కూడా సెట్!
- ➤కబ్జాదార్ల దిమాక్ చూస్తే కిర్రాక్ అంతే!
- ➤ఒకడు గోడ లేపితే, ఇంకొకడు రేకులు వేసే.
- ➤హైడ్రా సాబ్....ఇదేనా నాలాల పరిరక్షణ..?
- ➤ఇప్పటికైనా 'యాక్షన్' ఉంటుందా సార్లు..?

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**

అంబర్ పేట గోల్నాక మెయిన్ రోడ్డుకే జస్ట్ పది అడుగుల దూరం.. చుట్టూ కాస్ట్లీ ఏరియా.. నైజాం కాలం నాటి దాదాపు 120 ఫీట్ల వరద నీటి నాలా.. కోట్ల రూపాయల విలువ చేసే సర్కారు భూమి చూస్తే కబ్జా రాయుల కళ్లు ఊరుకుంటాయా? "ఎవడు అడుగుతాడ్రా మనల్ని?" అంటూ ఒకడు గోడలేపి, రేకులు వేసి, ఏకంగా ఇంటి నంబర్ కూడా తెచ్చుకోని బజాప్తా రాసుకున్నడు. ఆ 'కబ్జా మోడల్' చూసి పక్కనోడు కూడా అదే రూటు పడ్డడు.. ఈ విషయం పై మన 'ఇయ్యాల్టి' లో ఈ నెల 12న స్పెషల్ వార్తగా వచ్చినా మేటర్ పై అధికారుల దాకా పోయినా మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు మాత్రం "మాది కాదంటే మాది కాదు" అని ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటున్నారు.

**ముందోడు కావాలి.. వెనకొచ్చినోడు కాపీ కొట్టిండు!**

అలీకేఫ్ చౌరస్తా నుంచి గోల్నాక వెళ్లే రోడ్డులో, లంక బస్తీ మైసమ్మ టెంపుల్ దగ్గర ఉన్న 200 గజాల సర్కారు పరీక్ష ఒకడు నైస్‌గా చుట్టేసిండు. పొలిటికల్ సపోర్ట్, ఆఫీసర్ల హ్యాండ్ ఇన్ హ్యాండ్‌తో అల్లాడిపోయేలా ఇంటి నంబర్ కూడా సెట్ చేసుకున్నాడు. ముందోడు సక్సెస్ అయ్యేసరికి పక్కనున్న మరో 'పెద్దమనిషి'కి కూడా ఆశ పుట్టింది. ఆయన కూడా జట్ పట్ అని గోడ లేపి రేకులు వేసేసిండు. ఇప్పుడు హౌస్ నంబర్ కోసం ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొడుతున్నాడు.

**నాలాను మింగుతున్న ముఠా.. నిద్రపోతున్న అధికారులు!**

అది ఉత్త ఖాళీ జాగ కాదు, నైజాం కాలం నాటి 120 ఫీట్ల వరద నీటి నాలా.. రేపు వర్షాలు పడితే బస్తీ మొత్తం చెరువు కావడం ఖాయం. కానీ కబ్జాదారులకు నాలా నీళ్లు కనిపించలేవు.. కోట్ల విలువైన సర్కారు భూమే కనిపించింది.

**'ఖామోష్' డ్రామా**

ఈ కబ్జా విషయం పేపర్లలో వార్తలొచ్చినా, మేటర్ పైదాకా పోయినా అధికారుల్లో అసలు చలనమే లేదు. రెవన్యూ అధికారులు "మాకు పించన్ల పని ఉంది" అంటారు.. జీహెచ్‌ఎంసీ వాళ్లేమో "సర్ ముసాయిదాలో బిజీ" అని సాకులు చెప్తారు.

**మామూళ్ల మత్తు**

ఆఫీసర్లు అందినకాడికి దండుకుని, జేబులు నింపుకొని, "అది మా పరిధి కాదు.. వాళ్ల పరిధి" అని నెట్టేస్తూ కబ్జాదారులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే విమర్శలు బస్తీలో హోరెత్తుతున్నాయి.

**హైడ్రా సార్.. మీరైనా దిగుతారా?**

ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ, ముందుగా, ముఖ్యంగా హైడ్రా అధికారులు రంగంలోకి దిగి ఈ అక్రమ నిర్మాణాలపై విచారణ జరపాలి. ఆ గోడలు కూల్చి, ఇంటి నంబర్లు ఎలా వచ్చాయో తేల్చి, నాలాను కాపాడకపోతే రాబోయే రోజుల్లో బస్తీ జనం మునిగిపోవడం ఖాయం...!



# వాన పడితే చాలు..

## ఇళ్లలోకి మురుగు నీళ్లు..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**

- ♦బాక్స్ డ్రెయిన్ పనులకు స్పీడ్ పెంచాలె..!
- ♦శంకర్‌నగర్ నుంచి గంగానగర్ దాకా డ్రైనేజీ కష్టాలకు చెక్ పెట్టాలె!
- ♦కేటీఆర్ చొరవతో మంజూరైన పనులు..
- ♦ఆలస్యంపై అధికారులకు మాజీ కార్పొరేటర్ దూసరి
- ♦లావణ్య శ్రీనివాస్ గౌడ్ క్లాస్!
- ♦"పనులు ఫటాఫట్ కంప్లీట్ చేయాలె.. జనాలకు ఇబ్బంది రాకుండా సూడాలె"

భారీ వర్షం కురిసిందంటే చాలు..గోల్నాక డివిజన్ శంకర్‌నగర్, జిందానగర్, అశోక్‌నగర్, మారుతినగర్, న్యూ గంగానగర్, గంగానగర్ బస్తీల జనాలకు టెన్షన్ మొదలవుతోంది. వర్షపునీరు ఇళ్లలోకి రావడం, డ్రైనేజీలు నిండిపోయి రోడ్లపై పొంగిపొర్లడం.. ఏటా ఇదే తంతు..అయితే ఈ సమస్య పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ హయాంలో బాక్స్ డ్రెయిన్ పనులకు నిధులు మంజూరు కాగా.. అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా జాప్యం జరిగింది. అయితే ఇటీవలే పనులు షురూ కాగా .. గోల్నాక న్యూగంగనర్ వద్ద బాక్స్ డ్రెయిన్ పనులను మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించిర్రు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో బస్తీల్లో నెలకొన్న డ్రైనేజీ, వర్షపునీటి సమస్యలను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పిర్రు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించడంతోనే బాక్స్ డ్రెయిన్ పనులకు మంజూరు లభించిందని, కేటీఆర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పనులు ప్రారంభమయ్యాయని తెలిపిర్రు. ఇటీవల చే నంబరు ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బాక్స్ డ్రెయిన్ ప్రాజెక్టు పనుల్లో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. అయితే.. ఇక ఆలస్యం చేయకుండా పనులను వేగంగా పూర్తి చేసి, వర్షాలు పడే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిర్రు.

## బాగ్ అంబర్‌పేట్‌ల సమస్యల లొల్లి..జేసీకి బీజేపీ లీడర్‌ల వినతి పత్రం మస్తుగా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**



బాగ్ అంబర్‌పేట్ బీజేపీ డివిజన్ లీడర్‌లు గట్టిగ నిలవడి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ సాబ్‌కి కలసి గట్టి వినతి పత్రం ఇచ్చి వచ్చిర్రు. డీడీ కాలనీ, తురాబ్ నగర్, పోచమ్మ బస్తీ, పాముల బస్తి, మల్లికార్జున్ నగర్, భరత్ నగర్, ఎరుకల బస్తీ, న్యూ వినాయక్ నగర్, సీఈ కాలనీ, రామకృష్ణ నగర్, సోమసుందర్ నగర్, శారద నగర్, బతుకమ్మ కుంట, కురుమ బస్తీ, కుమ్మరి బస్తీ, సాయిబాబా నగర్ కాలనీల్లో ఖరాబైన రోడ్ల గుంతలు, పగిలిన స్టార్మ్ వాటర్ మ్యాన్‌హోల్స్, బంద్ పడ్డ వీధి దీపాలు, దోమల దండయాత్రతో జనాలు ఇబ్బందులు పడుతున్నరని తెలిపిన్రు. తక్షణమే రోడ్ల రిపేర్లు, మ్యాన్‌హోల్స్ బాగు చేయడం, లైట్లు వెలిగించడం, ఫాగింగ్ చేసి పారిశుద్ధ్యం ముమ్మరం చేయాలని కోరిర్రు. ఈ ప్రోగ్రామ్‌ల డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ పి. నాగరాజు చారి, రాష్ట్ర నాయకులు పి. గోవర్ధన్ రెడ్డి, కెంచె చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి, యోగేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆర్. రాం రెడ్డి లీడర్లందరూ గట్టిగ పాల్గొని జనాల గోడును కమిషనర్‌కి విన్నవించిన్రు.

## పాపన్న ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు బలం.. జి.ఆనంద్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**



హైదరాబాద్ బర్కత్ పుర బీజేపీ సిటీ ఆఫీసులో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు కిర్రాక్ గ చేసిర్రు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిండు. పాపన్న గౌడ్ సామాజిక న్యాయానికి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆనంద్ గౌడ్ అన్నారు. ఆయన ధైర్యం, త్యాగం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి అని జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి చెప్పిండు. పాపన్న ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చిర్రు. కార్యక్రమంలో జి. భరత్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్, మోతుకుల శ్యామ్ రాజ్, పవన్ కుమార్, సుప్రియ గౌడ్, మూల రవీందర్ గౌడ్, కేసరి నర్సింగ్ రావు యాదవ్, శ్రీధర్ గౌడ్, గారపాటి అనంత లక్ష్మితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

# పాపన్న జయంతిల పూలదండలు.. వీరుడి యాదిల మనసు నిండా దండాలు!

## అంబర్‌పేటల కాలేరు వెంకటేశ్ జర గట్టిగనే యాది చేసుకున్నడు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**



అంబర్‌పేట్‌ల గౌడ్ సంఘం నాయకులు గట్టిగ నిలవడి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మస్తు ధూమ్‌ధామ్‌గా చేసిన్రు. ఈ ప్రోగ్రామ్‌కి మన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు ముఖ్య అతిథిగా వచ్చి, పాపన్న గౌడ్ ఫోటోకి పూలమాల వేసి దండం పెట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ– "పాపన్న గౌడ్ సాబ్ అంటే మాటలు కాదు, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఖిల్లాలు కొట్టిన గొప్ప శూరుడు..ఆయన ధైర్యం, ఆ సామాజిక న్యాయ పోరాటం ఈనాటి యూత్‌కి నిజమైన స్ఫూర్తి" అని గట్టిగా చెప్పిండు.

## వై జంక్షన్ల నివాళ్లు.. ట్యాంక్ బండ్ వరకు పెద్ద పాదయాత్ర దోస్త్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**



గౌండ్ల ఆరాధ్య దేవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను హిమాయత్ నగర్ డివిజన్‌లో మస్త్ గట్టిగనే చేసిన్రు. సీఎం రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌పై కొత్తగా ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా.. హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్ద పాపన్న ఫోటోకి పూలమాల వేసి గట్టిగ నివాళులర్పించారు. అక్కడ్నుంచి గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు, గౌడ్ హాస్టల్ ప్రెసిడెంట్ చక్రవర్తి గౌడ్‌తో కలిసి డివిజన్ గౌడ్ సోదరులు, హాస్టల్ పిల్లలు మస్తు సంఖ్యలో పెద్ద పాదయాత్రగా ట్యాంక్ బండ్‌కి చేరుకుని జయంతి వేడుకలను కిక్కిరిసిపోయేలా సక్సెస్ చేసారు!

## అంబర్‌పేట్‌ల ఉత్సవం..నివాళులర్పించిన వీహెచ్, గౌతమ్ రావు మస్తుగా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18:**



అంబర్‌పేటల గౌడ సంఘం నాయకులు తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మస్త్ ధూమ్‌ధామ్‌గా చేసిన్రు. ఈ ప్రోగ్రామ్‌కి రాష్ట్ర ప్రభుత్వ బీసీ సలహాదారు వి.హనుమంతరావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ముఖ్య అతిథులుగా వచ్చి, పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి దండం పెట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ..పాపన్న గౌడ్ సాబ్ అంటే బడుగు బలహీన వర్గ సంక్షేమం కోసం ఖిల్లాలు కొట్టిన గొప్ప వీరడని కొనియాడిన్రు. గౌతమ్ రావు మాట్లాడుతూ "పాపన్న అందరివాడు, ఆయన జయంతి అందరూ జర గట్టిగనే జరుపుకోవాలి" అని పిలుపునిచ్చిన్రు.తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్, బత్తిని రవి, పంజాల గిరిధర్ గౌడ్, తోలుపునూరి కృష్ణగౌడ్ సహా సంఘం నాయకులు మస్తు సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిర్రు



## అంబర్‌పేట నుంచి ఫీవర్ ఆసుపత్రి వరకు.. దూసరి లావణ్య నివాళులు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 18**

అంబర్‌పేట్ గౌడ సంఘం, ఆలీ కేఫ్ చౌరస్తా, నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి జంక్షన్‌లల్లా తెలంగాణ ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి గట్టిగనే నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–"పాపన్న గౌడ్ సాబ్ పోరాట స్ఫూర్తిని ఈనాటి యూత్‌కి అందుకొని ముందుకు పోవాలి.

## మార్కెట్లకు 'గ్లోబల్ టెన్షన్'.. 493 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18**

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి. సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. కీలక రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ 493 పాయింట్ల నష్టంతో 77,235.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 132.75 పాయింట్లు పతనమై 24,154.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి 24,300 స్థాయి కీలక నిరోధంగా మారిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. ఈ స్థాయిని దాటితే 24,400-24,500 వరకు పుంజుకునే అవకాశం ఉందన్నారు. లేకపోతే అమ్మకాల ఒత్తిడి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేశారు. నిఫ్టీలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.43 శాతం క్షీణించింది. స్మాల్‌క్యాప్ సూచీ మాత్రం పెద్దగా మార్పు లేకుండా ముగిసింది.



## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది: మహేశ్ కుమార్ గౌడ్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 18:ం**

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## మంత్రి పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 18**



: సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు.

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 18:**



తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

## 22Aపై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు: వెనుక పెద్ద కుట్ర ఉందంటూ సంచలనం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 18:**




రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖలో నిషేధిత భూముల (22A) జాబితా వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. తాజాగా ఇదే అంశంపై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇయ్యాల ఆయన నగరంలో మీడియాతో మాట్లాడుతూ.. 22ఏ జాబితా లొసుగుల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కొందరు కావాలని ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. 22A జాబితా అంశంపై ప్రభుత్వం త్వరలోనే సమగ్ర విచారణ జరిపిస్తుందని అన్నారు. ఇందులో ఎవరు ఉన్నా, ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని కామెంట్ చేశారు.

## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి: ఖర్గే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తామూ పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోంది.

## 'ఆ చర్య సిగ్గుగా ఉంది'..

### త్రిషకు సీఎం విజయ్ సెల్యూట్ చేయడంపై డీఎంకే ఆగ్రహం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**



ముఖ్యమంత్రి హోదాలో విజయ్ తొలిసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ముందు వరుసలో త్రిష ఆశీనురాలైంది. ముఖ్యమంత్రి విజయ్ తల్లిదండ్రుల ప్రక్కనే కూర్చుని ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనిపించింది. మొబైల్‌లో ఫొటోలు తీస్తూ నవ్వుతూ కనిపించింది. ఇక పరేడ్ సమయంలో సీఎం విజయ్ త్రిషకు సెల్యూట్ చేయడం.. బదులుగా త్రిష కూడా విజయ్‌కు సెల్యూట్ చేసింది. ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా రచ్చ రచ్చ చేస్తోంది. ఇ ద్దరూ పరస్పరం సెల్యూట్ చేసుకోవడంపై విపక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాన ప్రతిపక్షం డీఎంకే పత్రిక 'మురసోలి' దుమ్మెత్తిపోసింది. ఏం హోదా ఉందని త్రిషను ముందు వరుసలో కూర్చోబెట్టారని నిలదీసింది.

## 'జైలు నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించండి'.. పాక్? సుప్రీంకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18**



: జైల్లో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్? ఆరోగ్యంపై ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఇమ్రాన్?కు జైలు నుంచి ఇస్లామాబాద్?లోని పిషా ఇంటర్నేషనల్ ఆస్పత్రతికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. అలాగే కుటుంబ సభ్యులతో వారానికోసారి సమావేశమయ్యే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఆసుపత్రిలో చేర్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ షాహిద్ వహీద్, జస్టిస్ నయీమ్ అక్తర్ అఫ్గాన్, జస్టిస్ ఇష్తియాక్ ఇబ్రహీంతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.




## మెటాకు కేంద్రం మరోసారి వార్నింగ్?

**- చట్టాలను ఉల్లంఘిస్తే రక్షణ ఉండదని హెచ్చరిక**

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనల్లో చిన్నారులపై లైంగిక వేధింపుల మెటీరియల్ కు సంబంధించిన ఉల్లంఘనల విషయంలో సోషల్ మీడియా వేదికలు, వ్యక్తులు చట్టపరమైన రక్షణ కోల్పోతారని మెటాకు కేంద్రం వార్నింగ్ ఇచ్చింది. అశ్లీల కంటెంట్‌ను అనుమతించడం చట్ట ఉల్లంఘన అని కేంద్రం తెలిపింది. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికీ ఎలాంటి చట్టపరమైన మినహాయింపు ఉండబోదని తేల్చిచెప్పింది. అయితే, సెన్సార్‌షిప్ విధించడం లేదా కంటెంట్‌ను పరిమితం చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేసింది. భారతీయ చట్టాలు, నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడటమే నని తమ ఉద్దేశమని వివరించింది. ఈ క్రమంలో బాలలపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఏ పోస్ట్‌ను సహించబోమని సంస్థకు తేల్చిచెప్పినట్లు కేంద్రం వెల్లడించింది.



## 'ఆపరేషన్ సిందూర్' డాక్యుమెంటరీపై పాకిస్థాన్ విమర్శలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

ఆపరేషన్ సిందూర్‌పై భారత్ రూపొందించిన డాక్యుమెంటరీని పాకిస్థాన్ సైన్యం మంగళవారం ఖండించింది. ఆ డాక్యుమెంటరీ ఆపరేషన్? సిందూర్?లోని క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించిందని, ఏకపక్ష కథనాన్ని మాత్రమే అందించిందని ఆరోపించింది. ఈ డాక్యుమెంటరీ ఆ ఘటనను భారతదేశానికి ఇష్టమైన రీతిలో అత్యంత నాటకీయంగా చిత్రీకరించిందని పేర్కొంది. డిస్కవరీ సంస్థ చిత్రీకరించిన "డీక్లాసిఫైడ్: ఆపరేషన్ సిందూర్" డాక్యుసిరీస్‌కు ప్రతిస్పందనగా సైన్యం మీడియా విభాగమైన ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ ఒక ప్రకటనను విడుదల చేసింది.




## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు.. రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18**

పీఎం కేర్స్ ఫండ్ నిధులు సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ నిధి మొత్తం విలువ రూ. 8,452.07 కోట్లకు వృద్ధి చెందింది. పెట్టుబడి వ్యూహాల్లో తీసుకొచ్చిన మార్పుల కారణంగానే ఈ స్థాయిలో వృద్ధి నమోదైందని తాజా ఆడిట్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో రూ. 7,173.03 కోట్లుగా ఉన్న నిధులు, ఏడాది ముగిసే సమయానికి గణనీయంగా పెరిగాయి. గతంలో నిధులన్నీ అధికంగా సేవింగ్స్ ఖాతాల్లోనే ఉండగా, ఇప్పుడు మెరుగైన రాబడి కోసం వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మళ్లించారు. ప్రస్తుతం మొత్తం నిధుల్లో రూ. 6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉండగా, కేవలం రూ. 605.41 కోట్లు మాత్రమే సేవింగ్స్ ఖాతాల్లో ఉన్నాయి. అంటే పీఎం కేర్స్ మొత్తం నిధుల్లో దాదాపు 92.8 శాతం ఎఫ్‌డీలలోనే ఉన్నాయి.

## హర్మ్యాజ్ జలసంధిలో మరో నౌక లక్ష్యంగా దాడి.. దెబ్బతిన్న ఇంజిన్ రూమ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18**

:కీలకమైన హర్మ్యాజ్ జలసంధిలో ఉద్రిక్తతలు మరోసారి ఒక్కసారిగా పెరిగాయి. ఒమన్ తీరంలో జలసంధి గుండా ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌకపై మంగళవారం తెల్లవారుజామున దాడి జరిగింది. ఈ దాడిలో నౌక ఇంజిన్ గది పాక్షికంగా దెబ్బతినగా, సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు. ఈ విషయాన్ని బ్రిటిష్

సైన్యానికి చెందిన యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ధ్రువీకరించింది. కాగా, దాడికి గురైన నౌక వివరాలను గానీ, అందులోని సరుకు గురించి గానీ అధికారులు ఇంకా వెల్లడించలేదు.

## సీజేపీ ఆందోళనపై హైపవర్ కమిటీ.. సుప్రీం కీలక నిర్ణయం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

ఢిల్లీలో జూలై 20న జరిగిన నీట్ నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాలు, అక్రమాలపై విచారణ జరిపేందుకు ఒక హై పవర్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. రిటైర్డ్ న్యాయమూర్తులు, మాజీ డీజీపీ, సీబీఐ మాజీ డైరెక్టర్లతో కూడిన ఈ కమిటీ నిరసనల రోజు నాటి సీసీటీవీ, వీడియో దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందని చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ప్యానెల్‌లో చేర్చాల్సిన ఇతర సభ్యులపై

వివిధ పార్టీల నుంచి సూచనలు అందిన తర్వాత, కమిటీని ఏర్పాటు చేసేందుకు సంబంధించిన ఉత్తర్వులను బుధవారం విడుదల చేస్తామని ధర్మాసనం తెలిపింది.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/



# స్పైడర్‌మ్యాన్‌కు కుక్కల టెన్షన్..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

సూపర్‌హీరో అవతారంలో రోడ్డెక్కిన ఓ స్పైడర్‌మ్యాన్‌కు వీధికుక్కలు చుక్కలు చూపించాయ్.. రెడ్--బ్లూ సూట్‌లో స్టైల్‌గా నడుస్తుండగా.. ఒక్కసారిగా 4--5 కుక్కలు భౌభౌ అంటూ వెంటపడ్డాయ్. ఇంకేముంది.. సూపర్ పవర్స్ సంగతి పక్కనపెట్టి మనోడు ప్రాణాల కోసం పరుగు షురూ చేశాడు. తొందరలో కిందపడినా కుక్కలు మాత్రం వదల్లేదు. పక్కనే ఉన్న వ్యక్తి కాపాడకుండా నవ్వుతూ వీడియో తీయడంతో.. ఆ ఫన్నీ సీన్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్..“ఒకప్పుడు స్పైడర్‌మ్యాన్ జనాలను కాపాడేవాడు.. ఇప్పుడు తనను తాను కాపాడుకోలేకపోయాడు అంటూ నెటిజన్లు కామెంట్లతో రచ్చ చేస్తున్నారు.



సూపర్ పవర్స్ గాయబ్..
ఉరుకుడే ..ఉరుకుడు !



## రూహి సింగ్.. తడి జుట్టుతో
# ఫుల్ జోష్..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18:**

రూహి సింగ్ తన లేటెస్ట్ ఫోటోతో నెట్టింట మళ్లీ హీట్ పెంచేసింది. తడి, చెదిరిన నల్లటి జుట్టు భుజాలపై జారుతుండగా.. సింపుల్ పోజులోనూ అమ్మడి గ్లామర్ ఫుల్‌గా హైలైట్ అయింది. మోడలింగ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన రూహి.. తన స్టైల్, యాక్టింగ్ టాలెంట్‌తో నెమ్మదిగా క్రేజ్ పెంచుకుంటోంది. కొత్త ప్రాజెక్టులతో కెరీర్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతూ.. ఫ్యాన్స్‌కు మాత్రం వరుసగా విజువల్ ట్రీట్ ఇస్తోంది..మొత్తానికి రూహి లుక్.. సింపుల్‌గా ఉన్నా సీన్ మాత్రం మామూలుగా లేదంటున్నారు నెటిజన్లు..

# రుహానీ శర్మ.. సింపుల్ లుక్‌లోనే ఫుల్ ఖుషీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18**

: సౌత్ సినిమాలతో పాటు హిందీ ప్రాజెక్టుల్లోనూ తన టాలెంట్‌తో దూసుకుపోతున్న రుహానీ శర్మ . ప్రతి పాత్రలోనూ కొత్తదనం చూపిస్తూ ఫ్యాన్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఇక ఈసారి మాత్రం ఎలాంటి హంగామా లేకుండా సింపుల్‌గా కనిపిస్తూ.. తన క్యూట్ స్మైల్‌తో ఆనందాన్ని పంచుతోంది. అటు నటనలో వైవిధ్యం.. ఇటు లుక్స్‌లో స్టైల్.. మొత్తానికి రుహానీ శర్మ క్రేజ్‌కు కిర్రాక్ కిక్కే అంటున్నారట ఫ్యాన్స్!



## కుషిత కల్లాపు.. గ్లామర్ గుబాళింపు..
# టాలీవుడ్‌లో దూకుడు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18:**

కుషిత కల్లాపు లేటెస్ట్ ఫోటోతో నెట్టింట మరోసారి సందడి షురూ చేసింది. చీకటి బ్యాక్‌డ్రాప్‌లో కాన్ఫిడెంట్‌గా పోజిస్తూ.. ఒక భుజంపై జాలువారుతున్న పొడవాటి నల్లటి జుట్టుతో అమ్మడి లుక్ అదిరిపోయింది.టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు కుషిత ఫుల్ స్పీడ్‌లో దూసుకుపోతోంది. యాక్టింగ్‌తో పాటు గ్లామర్‌తోనూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటూ.. కొత్త ప్రాజెక్టులతో కెరీర్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతోంది. మొత్తానికి కుషిత లుక్ చూస్తే.. సింపుల్ పోజే అయినా గ్లామర్ మాత్రం గట్టిగానే ఉందంటున్నారు నెటిజన్లు!





## అదితి బుధతోకి.. రెడ్ హెయిర్‌తో రచ్చ..
# లుక్ చూస్తే మైండ్ బ్లాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18:**

అదితి బుధతోకి లేటెస్ట్ ఫోటోలో ఫుల్ కాన్ఫిడెన్స్‌తో మెరిసిపోతోంది. పొడవాటి అలలా జాలువారుతున్న ఎరుపు–గోధుమ రంగు జుట్టు.. సింపుల్ పోజ్‌కు మరింత స్టైలిష్ టచ్ ఇచ్చింది. నేపాల్‌కు చెందిన అదితి మోడలింగ్, సినిమా రంగాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది. తన అందం, టాలెంట్‌తో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతోంది. మొత్తానికి అదితి లుక్ చూస్తే.. సింపుల్ స్టైల్ అయినా సీన్ మాత్రం ఫుల్ ఫైర్ అంటున్నారు ఫ్యాన్స్!



## అనిల్ రావిపూడి.. హిట్ మిషన్ షురూ..
# టైటిల్‌పై కిర్రాక్ ట్విస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18**: వెంకటేష్--కళ్యాణ్ రామ్ కాంబోలో అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్‌పై ఫుల్ హైప్ నడుస్తోంది. కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ మూవీని వచ్చే సంక్రాంతికి దించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. అసలు కిర్రాక్ ట్విస్ట్ ఏంటంటే.. మూవీ టైటిల్ ఇంకా ఫిక్స్ కాలేదు.. ‘జనవరి 12 విడుదల’తో పాటు ‘బామ్మర్ది బాల్‌రెడ్డి’ అనే పేర్లు వైరల్ అవుతున్నాయ్. కళ్యాణ్ రామ్ పాత్ర పేరు బాల్‌రెడ్డి కావడంతో ఈ టైటిల్‌కు గట్టిగానే బజ్ వస్తోంది. మరి అనిల్ రావిపూడి ఏ టైటిల్‌కు ఓటేస్తాడో.. ఫైనల్ బొమ్మ ఏంటో చూడాలి మరి..



# రీల్స్ రచ్చ.. రోడ్డుపైనే ఫైట్..!
## జుట్టుపట్టుకుని కుమ్మేసుకున్న యువతులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

బెంగళూరులోని కబ్బన్ పార్క్ దగ్గర రీల్స్ విషయంలో ఇద్దరు యువతుల మధ్య మొదలైన చిన్న పంచాయితీ.. క్షణాల్లోనే మాస్ ఫైట్‌గా మారిపోయింది..మాటా మాటా పెరిగి.. జుట్టు పట్టుకుని, పిడిగుద్దులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. చుట్టుపక్కల వాళ్లు, ఫ్రెండ్స్ ఆపేందుకు ట్రై చేసినా సీన్ కంట్రోల్ కాలేదు. అక్కడున్నవాళ్లు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో.. ఈ రీల్స్ రచ్చ ఇప్పుడు నెట్టింట ఫుల్ వైరల్ అయింది. పోలీసులు కూడా ఘటనపై వివరాలు సేకరిస్తున్నట్టు సమాచారం.



## ఆస్తి కోసం భార్యనే లేపేసిన భర్త.. ప్రైవేటు పార్టులో కరెంట్ షాక్‌తో దారుణం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

యూపీలోని రాంపూర్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 13 ఏళ్ల కిందట పెళ్లి చేసుకున్న భార్య నస్రీన్‌ను.. ఆస్తి కోసం భర్త ఇస్రార్ అత్యంత కిరాతకంగా హత్య చేశాడని పోలీసులు తెలిపారు. తండ్రి తన కుమార్తెలకు పంచిన భూమిలో నస్రీన్ వాటాను అమ్మాలని భర్త, అత్తమామలు ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం. ఆమె ఒప్పుకోకపోవడంతో గొడవ జరిగింది. ఈ క్రమంలో ప్రైవేటు పార్టులో విద్యుత్ షాక్‌కు గురిచేసి ఆమెను హతమార్చినట్టు పోలీసులు వెల్లడించారు. భార్యను ఆస్తి కోసం నిత్యం వేధించేవాడని బంధువులు ఆరోపిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.



# రవితేజ ‘ఇరుముడి’.. సెన్సార్ ఓకే.. ఇక థియేటర్లలో మాస్ జాతర!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 18:**

మాస్ మహారాజా రవితేజ ‘ఇరుముడి’కి సెన్సార్ క్లియరెన్స్ వచ్చేసింది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు ‘ఖ/యూ’ సర్టిఫికెట్ లభించగా.. రన్‌టైమ్‌ను 2 గంటల 25 నిమిషాలుగా లాక్ చేసినట్టు సమాచారం.ఆగస్టు 21న థియేటర్లలోకి రానున్న ఈ మూవీపై ఇప్పటికే మంచి బజ్ నడుస్తోంది. వరుస ఫ్లాపులతో ఉన్న రవితేజకు ఈ సినిమా హిట్ ఇస్తుందనే నమ్మకంతో ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. మరి ‘ఇరుముడి’ బాక్సాఫీస్ దగ్గర ఏ రేంజ్‌లో దుమ్మురేపుతుందో చూడాలి



## తాళి కట్టిన 5 రోజులకే టాటా..ఇంట్లోని రూ.11 లక్షలు లూటీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 18:**

ఆగ్రాలో పెళ్లి పేరుతో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. పేదింటి అమ్మాయి అంటూ నమ్మించి పెళ్లి చేసుకున్న యువతి.. ఐదు రోజులకే ఇంట్లోని బంగారం, వెండి, నగదు ఊడ్చేసి రాత్రికి రాత్రే జంప్ అయిందని బాధితులు ఆరోపించారు. లాకర్లు చెక్ చేయగా 4 తులాల బంగారం, కిలో వెండి ఆభరణాలతో పాటు నగదు మాయమైనట్టు గుర్తించారు. మొత్తం నష్టం సుమారు రూ.11 లక్షలని కుటుంబం చెబుతోంది. పెళ్లి సంబంధం కుదిర్చిన మధ్యవర్తిని నిలదీయగా బెదిరింపులకు దిగడంతో.. కోర్టును ఆశ్రయించారు.కోర్టు ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేసి.. పెళ్లికూతురు ప్రీతితో పాటు మధ్యవర్తి, ఆమె సోదరుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు.



ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396